mahindra Rise



# పని ప్రదేశములో లైంగిక వేధింపుల నివారణ

**మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ ("కంపెనీ") తన పని ప్రదేశాలు అన్నింటిలోనూ సురక్షితమైన, విరోధ-రహితమైన మరియు వేధింపు లేని పని వాతావరణాన్ని అందించుటలో విశ్వాసం ఉంచుతుంది. పని ప్రదేశములో లైంగిక వేధింపు పట్ల మేము ఎంత మాత్రమూ సహనమును పాటించని పద్ధతిని అనుసరిస్తాము. లైంగిక వేధింపులో ఏదైనా అవాంఛిత లేదా ఉద్దేశ్యపూర్వక శారీరక, మాట పూర్వక, లేదా సంజ్ఞా పూర్వక లైంగిక స్వభావ ప్రవర్తన చేరి ఉంటుంది.**

## వర్తింపు:

కంపెనీ మరియు దాని అనుబంధ సంస్థలకు ఈ పాలసీ వర్తిస్తుంది మరియు కంపెనీ యొక్క ఏవైనా స్థానాలతో (పని ప్రదేశాలను) ముడిపడి ఉన్న లేదా సందర్శించే వ్యక్తులు అందరికీ వర్తింపజేస్తుంది. ఇది లింగ-తటస్థమైన పాలసీ మరియు తమ లైంగిక ధోరణి లేదా లింగ ప్రాధాన్యతలతో నిమిత్తం లేకుండా ఉద్యోగులు అందరికీ వర్తిస్తుంది.

## ఫిర్యాదులు:

లైంగిక వేధింపు యొక్క ఫిర్యాదు ఏదైనా దర్యాప్తు చేయబడుతుంది మరియు ఒకవేళ ఋజువైన పక్షములో, తీవ్రమైన దుష్ప్రవర్తన మరియు కంపెనీ యొక్క ప్రవర్తనా నియమావళి మరియు సర్వీస్ నియమాల అతిక్రమణగా భావించబడుతుంది మరియు సంబంధిత వ్యక్తులపై సముచితమైన చర్య తీసుకోబడుతుంది.

పని ప్రదేశములో లైంగిక వేధింపును అనుభవించిన బాధిత వ్యక్తి ఎవరైనా సాధ్యమైనంత త్వరగా సంబంధిత అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి) సభ్యుడిని కలుసుకోవాలి, ఫిర్యాదును దాఖలు చేయడానికి సంబంధించిన మార్గదర్శనం మరియు అది పరిష్కారం అయ్యేవరకూ సహేతుకమైన సహాయతను వారు అందిస్తారు. చివరి సంఘటన జరిగిన తేదీ నుండి 3 నెలల లోపున సంబంధిత ఐసిసి వారికి ఫిర్యాదును లిఖితపూర్వకంగా దాఖలు చేయవలసి ఉంటుంది. ఏదైనా జోనల్ ఐసిసి యందు అధిక పనిభారం ఉన్న సందర్భాల్లో, ముఖ్య ఎథిక్స్ అధికారి ఒక కొత్త ఫిర్యాదును మరొక జోనల్ ఐసిసి కి పంపించవచ్చు లేదా విచారణ చేపట్టడానికై మరొక జోనల్ ఐసిసి నుండి సభ్యులను ఆ ఐసిసి కి తాత్కాలికంగా కేటాయించవచ్చు. ప్రతి విచారణ - తొంభై రోజుల లోపున పూర్తి చేయబడుతుంది.

## గోప్యత:

ఏ ఫిర్యాదుకు సంబంధించినదైనా సమాచారం అంతా సాధ్యమైనంత శ్రద్ధగా, సున్నితత్వం మరియు విచక్షణతో వ్యవహరించబడుతుంది మరియు ఎవరైనా వ్యక్తి లేదా సాక్షిని గుర్తించగలిగిన ఏదైనా సమాచారము ప్రచురించబడదు, తెలియజేయబడదు, లేదా ఏ విధంగానూ ప్రజలకు, పత్రికలకు లేదా మీడియాకు తెలిసే విధంగా వెల్లడి చేయబడదు.

## రక్షణ:

ఒకవేళ సందర్భానికి అవసరమైన పక్షములో, మరియు బాధితవ్యక్తి/ఫిర్యాదుదారు ఏ విధంగానైనా బెదిరింపు భావనకు గురైన పక్షములో ఫిర్యాదుదారుకు కంపెనీ రక్షణ కల్పిస్తుంది. ఒక విచారణ ఇంకా అపరిష్కృతంగా ఉన్న సందర్భములో, మధ్యంతర ఉపశమనాల కొరకు ఫిర్యాదుదారు ఐసిసి కి ఒక లిఖిత పూర్వక అభ్యర్థనను సమర్పించవచ్చు, అది ఆయా ఉదంతమును బట్టి ఐసిసి చే పరిగణించబడి, నిర్ణయం తీసుకోబడవచ్చు.

## సామరస్యపూర్వక పరిష్కారం:

విచారణ ప్రారంభించడానికి ముందు ఒకవేళ ఫిర్యాదుదారు గనక అలా కోరినట్లయితే, విషయాన్ని ఐసిసి రాజీ ప్రక్రియ ద్వారా, అట్టి రాజీ ప్రాతిపదికన ఎటువంటి ద్రవ్యరూప పరిష్కారము లేనియెడల అలా పరిష్కరించవచ్చు.

## తప్పుడు లేదా దురుద్దేశ్యపూర్వక ఫిర్యాదులు:

తప్పుడు లేదా దురుద్దేశ్యపూర్వక ఫిర్యాదులను దాఖలు చేసే లేదా మోసపూరిత లేదా తప్పుదారి పట్టించే డాక్యుమెంట్లను సమర్పించే వ్యక్తి ఎవరైనా సరే, సర్వీసు నుండి తొలగించబడటంతో సహా దానికే పరిమితం కాకుండా తగిన చర్యకు బాధ్యులు అవుతారు.

## అవగాహన మరియు శిక్షణ:

కంపెనీ అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుంది మరియు లైంగిక వేధింపుల గురించి ఉద్యోగులందరినీ చైతన్యవంతం చేయడానికి చర్చ కోసం వేదికలను ఏర్పాటు చేస్తుంది.

తదుపరి వివరాలు - ఈ POSH పాలసీ క్రింద జారీ చేయబడిన మార్గదర్శకాలలో కనుగొనవచ్చు.

mahindra Rise